News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :243 | ఖమ్మం | సోమవారం అక్టోబర్ 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 'ఎస్సారెస్పీ రెండోదశ'కు దామోదర్‌రెడ్డి పేరు

## సంతాప సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ
- ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం





నల్గొండ జిల్లాలో తాగు, సాగునీటి అవసరాల కోసం ఎస్సారెస్పీ రెండో దశ(స్టేజీ-2)ను తీసుకురావడానికి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పోరాటం చేశారని.. ఈ ప్రాంత కార్యకర్తల, ప్రజల కోరిక మేరకు ఆ కాలువకు ఆర్‌డీఆర్ ఎస్సారెస్పీ స్టేజీ-2గా నామకరణం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల్లో జీవో ఇస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన దామోదర్‌రెడ్డి సంతాప సభలో సీఎం ప్రసంగించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో కలిసి దామోదర్‌రెడ్డి చిత్రపటం వద్ద సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఆయన మరణం అత్యంత బాధాకరం. కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కోసం ఆస్తులను అమ్ముకున్న నిస్వార్థ నాయకుడు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసి టైగర్ దామన్నగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం పోరాడారు. గోదావరి జలాల కోసం ఉద్యమించి ఎస్సారెస్పీ స్టేజీ-2 ద్వారా సాగు, తాగునీటి కష్టాలు తీర్చారు" అని పేర్కొన్నారు. పార్టీ కోసం రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డిలు జోడెద్దుల్లా పనిచేశారని గుర్తుచేశారు.

**ఆయన జీవితం స్ఫూర్తిదాయకం: భట్టి విక్రమార్క**

"రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమైనది. పేదల సమస్యలు తీర్చే నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినకాలంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించారు.. యువత రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తిగా నిలిచారు" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో దశాబ్దం

వివరాలు 2లో..



# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

- జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలో, బుల్డోజర్ కావాలో తేల్చుకోవాలన్న కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్ల కూల్చివేతలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణ
- రెండేళ్లలో రూ. 2.80 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శ
- ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న కేటీఆర్
- ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పిలుపు
- బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని ఎద్దేవా

వివరాలు 2లో..

# విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదు



న్యూ ఢిల్లీ : విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. భారతదేశానికి దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్య కొంత మందికే ప్రత్యేక హక్కుగా మారకూడదని, అది స్వేచ్ఛకు పునాదిగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధి చెందే ప్రత్యామ్నాయ తయారీ వ్యవస్థను భారత్ నిర్మించాల్సి వుందని, ముందుకు సాగేందుకు

వివరాలు 2లో..

# 42% రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ



**ఏకతాటిపైకి ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**మరింత బలంగా ఉద్యమిస్తామని వెల్లడి**

**13న 'దిగ్బంధం' రద్దు.. 14 నాటి బంద్ 18కి వాయిదా**

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అందకుండా చేస్తున్న కుట్రలను అడ్డుకునేందుకు తెలంగాణ బీసీ జేఏసీని ఏర్పాటు చేసినట్లు బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్ సంయుక్తంగా ప్రకటించారు. బీసీలకు స్థానికసంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్ సాధించే

వివరాలు 2లో..

# కేంద్ర ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేసేవారిపై దాడులు



"కేంద్రంలోని భాజపా ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేసే వ్యక్తులు దాడులు, వేధింపులకు గురవుతున్నారు. సహ చట్టం సాయంతో అక్రమ మైనింగ్ వ్యవహారాన్ని బహిర్గతం చేసిన భోపాల్‌కు చెందిన పర్యావరణ కార్యకర్త శెహ్లా మసూద్‌ను కాల్చి చంపారు. సహ చట్టం ఉద్యమకారుల రక్షణకు ఉద్దేశించిన చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించినా ఇప్పటివరకు భాజపా సర్కారు అమలులోకి తీసుకురాలేదు" అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ

వివరాలు 2లో..

# దేశానికి యువతే అతిపెద్ద సంపద




దేశానికి అతిపెద్ద సంపద మన యువతే అని, ఈ శక్తిని సరైన మార్గంలో పెట్టాలంటే ప్రతి విద్యార్థి 4డీ సూత్రాన్ని తప్పక పాటించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జాన్సన్స్ పబ్లికేషన్స్ నిర్వహించిన టాలెంటోత్సవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంకితభావం, డిజిటల్ వ్యసనాలకు దూరం, క్రమశిక్షణ, బహుముఖ ప్రజ్ఞ అనే 4డీ సూత్రాలను యువత పాటించాలన్నారు. సంస్కారం, విలువలు లేని చదువు వ్యర్థమని, అది సమాజానికి మేలు చేయదన్నారు. పిల్లలకు పాఠశాల విద్య ఎంత ముఖ్యమో, కళలను నేర్చుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు.

వివరాలు 2లో..

# అమెరికా బెదిరింపులకు వెనక్కి తగ్గేది లేదు చైనా



బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 100 శాతం సుంకాల బెదిరింపులకు వెనక్కి తగ్గేది లేదని చైనా ఆదివారం ధీటుగా బదులిచ్చింది. బెదిరింపులతో కాకుండా చర్చలతో విభేదాలను పరిష్కరించు కోవాలని అమెరికాకు సూచించింది. అమెరికా సుంకాల పై చైనా వైఖరి స్థిరంగా ఉంది అని వాణిజ్య శాఖ ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. మేము సుంకాల యుద్ధాన్ని కోరుకోవడం లేదు. కాని సుంకాలకు

వివరాలు 2లో..

# మహిళా జర్నలిస్టుల్ని అడ్డుకున్న దాని పై వివరణ ఇచ్చిన తాలిబాన్ మంత్రి..!

న్యూ ఢిల్లీ : ఐక్యరాజ్యసమితి అనుమతితో భారత్ లో తొలిసారి పర్యటిస్తున్న తాలిబాన్ కీలక నేత, ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగమంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ తాజాగా రాజధాని ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టారు. ఇందులో జర్నలిస్టులు అందరినీ ఆహ్వానిస్తారని భావించినా మహిళల్ని మాత్రం రానివ్వలేదు. ఇప్పటికే తాలిబాన్లు అంటే మహిళల్ని చిన్నచూపు చూస్తారని, వారి స్వేచ్ఛ, హక్కుల్ని హరిస్తారనే పేరుంది. దీంతో ఈ వ్యవహారం

వివరాలు 2లో..





# అమ్మాయిల్ని బయట తిరగనీయొద్దు

**గ్యాంగ్ రేప్ ఘటన పై మమతా సంచలనం**

కోల్ కత్తా, అక్టోబర్ 12: వెస్ట్ బెంగాల్ దుర్గాపుర్ లోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న వైద్య విద్యార్థిని పై గ్యాంగ్ రేప్ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గతంలోనూ బెంగాల్ కోల్ కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో ఓ వైద్య విద్యార్థిని పై

వివరాలు 2లో..



## యువత కలలు సాకారం చేసేందుకు కృషి చేస్తాం

మొదటి పేజీ తరువాయి
యువత ఉచితాలను అడగడం లేదు, వారు ఎలాంటి సంక్షేమ పథకాలను అడగడం లేదు. మాకు 25 సంవత్సరాల భవిష్యత్తు ఇవ్వండి, ఉచితాలను కాదు అని యువత ఆ సమయంలో తనతో గట్టిగా చెప్పారు. యువత సామర్థ్యాన్ని ప్రభుత్వం ఉపయోగించు కోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## అమెరికా బెదిరింపులకు వెనక్కి తగ్గేది లేదు చైనా

మొదటి పేజీ తరువాయి
భయపడేది లేదు అని పేర్కొంది. ఏవైనా ఆందోళనలను చర్చల ద్వారా పరిష్కరించు కోవాలని సూచించింది. అమెరికా బెదిరింపులకు దిగితే. తమ దేశ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడు కోవడానికి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇటీవలి వారాల్లో అమెరికా కొత్త ఆంక్షలను ప్రవేశపెట్టిందని, అమెరికా ఎగుమతి నియంత్రణలకు లో బడి ఉన్న చైనా కంపెనీల సంఖ్యను విస్తరించడం కూడా ఉంది. నవంబర్ 1 నుండి చైనా దిగుమతుల పై ఇప్పటికే అమల్లో ఉన్న 30 శాతం సుంకాలకు మరో 100 శాతం అదనంగా విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదు

మొదటి పేజీ తరువాయి
పెరూ లేదా అమెరికా భాగస్వామ్యం మార్గం కావచ్చని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. దక్షిణ అమెరికాలోని విద్యార్థులతో సంభాషించిన వీడియోను కూడా జతచేశారు. విద్య విషయానికి వస్తే ఉత్సుకతతో, రాజకీయ లేదా సామాజికంగా ఎటువంటి భయం లేదా పరిమితులు లేకుండా బహిరంగంగా ఆలోచించేందుకు, ప్రశ్నలు అడగేందుకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. విద్య స్వేచ్ఛకు పునాది అని, శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించే, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించే మన దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యావ్యవస్థ భారతదేశానికి అవసరమని ఉద్ఘాటించారు. రాహుల్ గాంధీ పెరూలోని పొంటిఫికల్ కాథలిక్ యూనివర్శిటీ, చిలీ యూనివర్శిటీల్లోని విద్యార్థులలో సంభాషించారని కాంగ్రెస్ పేర్కొంది. విద్య, ప్రజాస్వామ్యం, భౌగోళిక రాజకీయ అంశాల పై బహుళ ధ్రువ ప్రపంచంలో భారతదేశం నేడు ఎలా ముందుకు సాగాలి అనే అంశం పై సంభాషణల్లో దృష్టి సారించారని పార్టీ తెలిపింది. రాహుల్‌గాంధీ వారం రోజుల పాటు కొలంబియా, బ్రెజిల్, పెరూ చిలీ దేశాల పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.

## మహిళా జర్నలిస్టుల్ని అడ్డుకున్న దాని పై వివరణ ఇచ్చిన తాలిబాన్ మంత్రి..!

మొదటి పేజీ తరువాయి
భారత్ లో వివాదాస్పదమైంది. దీని పై స్పందించిన కేంద్రం ఈ వ్యవహారంతో తమకు సంబంధం లేదని తేల్చేసింది. ఈ నేపథ్యంలో తాలిబాన్ మంత్రి స్వయంగా స్పందించారు. రెండు రోజుల క్రితం దిల్లీ లోని ఆఫ్ఘనిస్తాన్ ఎంబసీలో నిర్వహించిన ఈ ప్రెస్ మీట్ లో మహిళా జర్నలిస్టులు రానివ్వకుండా అడ్డుకున్న ఘటన పై తాలిబాన్ మంత్రి ముత్తాకీ స్పందించారు. ప్రెస్ కాన్ఫరెన్స్ విషయానికొస్తే, ఇది స్వల్ప నోటీసులో జరిగిందన్నారు. ఎంపిక చేసిన జర్నలిస్టులను మాత్రమే అనుమతించినట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతించే జర్నలిస్టుల జాబితా చాలా నిర్దిష్టంగా ఉందన్నారు. మహిళా జర్నలిస్టుల్ని అనుమతించక పోవడం మరింత సాంకేతిక సమస్య అని, తమ సహోద్యోగులు జర్నలిస్టుల నిర్దిష్ట జాబితాకు ఆహ్వానం పంపాలని నిర్ణయించుకున్నారని, ఇది తప్ప వేరే ఉద్దేశ్యం లేదని తాలిబాన్ మంత్రి ముత్తాకీ తేల్చిచెప్పేశారు. దీంతో ఆఫ్ఘనిస్తాన్ లోని తాలిబాన్ ప్రభుత్వ విధానాల ఆధారంగా వారి రాయబార కార్యాలయం కూడా పురుష జర్నలిస్టుల్ని మాత్రమే ఎంపిక చేసి మంత్రి ప్రెస్ మీట్ కు పిలిచినట్లు తేలిపోయింది. వాస్తవానికి రాయబార కార్యాలయాల్లోకి ఎవరిని అనుమతించాలి, ఎవరిని ఆపాలన్న దాని పై నిర్దిష్టమైన నిబంధనలే ఉన్నాయి. ఇవి ఆయా దేశాల విధానాల ఆధారంగా మాత్రమే ఉంటుంది. ఈ విషయంలో కేంద్రం ప్రమేయం కూడా ఉండదు. దీంతో కేంద్రం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకునే పరిస్థితి లేకుండా పోతోంది. అయితే కనీసం ఈ విషయంలో నిరసన వ్యక్తం చేయకుండా మౌనంగా ఉండటం పై కేంద్రంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

## జగన్ స్కాంలని బయటపెడతాం మంత్రి లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి
విశాఖపట్నం 50 శాతం ఏకనామిక్ రీజనల్‌లో ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివారం విశాఖపట్నంలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ లకి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ విశాఖపట్నంలో ప్యాలెస్‌లు కట్టాలని టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు రావడం లేదని చెప్పుకొచ్చారు. టీసీఎస్‌కి నవంబర్‌లో, కాగ్నిజెంట్ కి డిసెంబర్‌లో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నవంబర్ 14, 15వ తేదీల్లో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గూగుల్ ప్రతినిధులను తాము రేపు(సోమవారం) కలుస్తున్నామని తెలిపారు. సింగిల్ లార్జెస్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ సంస్థలని విశాఖపట్నానికి తీసుకువస్తున్నామని వెల్లడించారు మంత్రి నారా లోకేష్. గ్రేటర్ ఏకనామిక్ రీజియన్‌ని తయారు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రజలను ఒప్పించి, అభివృద్ధి చేసి, పెట్టుబడులు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, అరకు, పాడేరు ప్రాంతాలని కలుపుతూ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో పనిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

**హామీలన్నీ మోసమే...!**

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

**బీజేపీపైనా విమర్శలు**

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

# కేంద్ర ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేసేవారిపై దాడులు

- మొదటి పేజి తరువాయి
మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు అల్లం భాస్కర్, మధుసత్యం గౌడ్, కొమురయ్యలతో కలసి గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "కేంద్ర సమాచార కమిషన్‌లో 11 పోస్టులు ఉండగా కేవలం ఇద్దరు కమిషనర్లతోనే ప్రస్తుతం పనిచేస్తోంది. కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్ పదవి కూడా ఖాళీగా ఉంది. ఆ పోస్టులను భర్తీ చేయకపోవడం దుర్మార్గం. సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచేలా కేంద్రం సవరణలు చేసి... సమాచార కమిషనర్ల స్వతంత్రతను బలహీనపరిచింది. ఆ సవరణలను రద్దు చేయాలని, సమాచార కమిషనర్ల స్వతంత్రతను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. సవరణల కారణంగా వ్యక్తిగత సమాచారం పేరుతో ప్రజా ప్రయోజన సమాచారం ఇచ్చేందుకు నిరాకరించే అవకాశం ఏర్పడింది. కమిషన్ పనితీరుకు నిర్దిష్ట ప్రమాణాలు నిర్ణయించి, వార్షిక నివేదికల విడుదలను తప్పనిసరి చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

మంత్రి పొంగులేటిపై సహచర మంత్రులు సీతక్క, కొండా సురేఖ చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారా అని విలేకరులు ప్రశ్నించగా... అది తమ కుటుంబ సమస్య అని, పార్టీలో అంతర్గతంగా చర్చించుకుని పరిష్కరించుకుంటామని ఆయన సమాధానం ఇచ్చారు.

## 'ఎస్సారెస్పీ రెండోదశ'కు దామోదర్‌రెడ్డి పేరు

- మొదటి పేజి తరువాయి
పాటు వేరే రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తనయుడు సర్వోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిల్ని బయట తిరగనీయొద్దు

మొదటి పేజీ తరువాయి
అత్యాచారం జరిగిన ఘటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పశ్చిమ్ బెంగాల్ లో వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం పై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు, అమ్మాయిలను రాత్రిళ్లు బయట తిరగనీయొద్దంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల దుర్గాపూర్ లోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిని పై గ్యాంగ్ రేప్ ఘటన పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమ్మాయిలు, మహిళల్ని రాత్రిళ్లు బయట తిరగనీయొద్దని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విద్యార్థినులను రాత్రిళ్లు బయటకు పంపించకుండా కాలేజీ యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. అయితే ఆమె వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. దీదీ పై విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మహిళలకు రక్షణ కల్పిస్తామని మూడోసారి అధికారం చేపట్టిన టీఎంసీ పార్టీ ఇప్పుడు నేరస్థులకు కొమ్ము కాస్తోందంటూ మండిపడుతున్నాయి. కాలేజీ లోని అమ్మాయిలను రాత్రిళ్లు బయటకు పంపించొద్దు. వాళ్లను వాళ్లే కాపాడుకోవాలి. దుర్గాపూర్ గ్యాంగ్ రేప్ ఘటన అడవిలో జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, ఎవరినీ విడిచిపెట్టం, నిందితుల్ని కఠినంగా శిక్షిస్తాం. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ముగ్గురిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. దర్యాప్తు వేగంగా సాగుతోంది అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిషా లోని జలేశ్వర్ కు చెందిన 20 ఏళ్ల వైద్య విద్యార్థిని దుర్గాపూర్ లోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతోంది. అక్టోబర్ 10, శుక్రవారం రాత్రి తన ఫ్రెండ్ తో కలిసి డిన్నర్ చేసేందుకు కాలేజీ నుంచి బయటకు వెళ్లింది. అయితే ఆమె పై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు. రాత్రి 10 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. బాధితురాలి ఫోన్ ను లాక్కుని అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ముగ్గురిని అదుపు లోకి తీసుకున్నారు. మరికొంత మందిని గాలిస్తున్నారు. ఫోరెన్సిక్ బృందం ఘటనాస్థలికి చేరుకుని వివరాలను సేకరించింది. ఈ ఘటనతో బెంగాల్ తో పాటు దేశవ్యాప్తంగా మహిళల భద్రత %గా%పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరిన్ని కఠినమైన పాలసీలు, చట్టాలు తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 42% రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ

- మొదటి పేజి తరువాయి
దాకా జేఏసీ ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన బీసీ నేతలు.. జేఏసీగా ఏర్పడి ఉద్యమించాలని నిర్ణయించారు. బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యనేతలు మాట్లాడారు. బీసీ సంఘాలతో చర్చించుకుని 42 శాతం రిజర్వేషన్ కోసం మరింత బలంగా ఉద్యమించే లక్ష్యంతో.. ఈ నెల 14న తలపెట్టిన బంద్‌ను 18వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 13న నిర్వహించ తలపెట్టిన జాతీయ రహదారుల దిగ్బంధాన్ని రద్దు చేసినట్లు వెల్లడించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 'బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వటం అన్యాయం. రిజర్వేషన్లకు మద్దతుగా వాదించేందుకు 30 మంది బీసీలు పిటిషన్లు వేసినా వాటిని వినకుండా ఏకపక్షంగా స్టే ఇచ్చారు. ఈ నెల 18న చేపట్టే బంద్‌ను విజయవంతం చేసేందుకు బీసీ కుల, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు జేఏసీలుగా ఏర్పడాల'ని పిలుపునిచ్చారు. జాజుల మాట్లాడుతూ 'ఈ రోజే బీసీల అసలైన యుద్ధం మొదలైంది. మా మధ్య వైరుధ్యాలేమీ లేవు. ఉన్నవి భిన్నాభిప్రాయాలు మాత్రమే. బీసీల ప్రయోజనాల కోసం వాటిని పక్కన పెట్టి ఏకమయ్యాం. కుట్రలను ఛేదించి 42 శాతం రిజర్వేషన్లను రక్షించుకునేందుకు పార్టీలు, సంఘాలకు అతీతంగా ఒకే వేదికపైకి వచ్చాం. బంద్‌కు అన్ని వర్గాల మద్దతు కోరతాం' అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వీజీఆర్ నారగోని బీసీ జేఏసీ కార్యవర్గాన్ని ప్రకటించారు. జేఏసీ ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ ఛైర్మన్‌గా వీజీఆర్ నారగోని, కార్యనిర్వాహక ఛైర్మన్‌గా జాజుల శ్రీనివాస్‌గౌడ్, కో ఛైర్మన్లుగా రాజారాం యాదవ్, దాసు సురేశ్, కో ఆర్డినేటర్‌గా గుజ్జ కృష్ణ ఉంటారని, ప్రతి సంఘం, కులం నుంచి జేఏసీలో ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు.

## దేశానికి యువతే అతిపెద్ద సంపద

- మొదటి పేజి తరువాయి
సూర్యోదయానికి ముందే లేవడం, సూర్యాస్తమయం తర్వాత త్వరగా భోజనం ముగించడం, ఇంట్లో వండిన తాజా ఆహారం, సిరిధాన్యాలు తినడం అలవాటు చేసుకోవాలని వెంకయ్య పిలుపునిచ్చారు.

## టపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అనుమతి తీసుకోవాలి.

- ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 12,**
దీపావళి పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎవరయినా సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు – 1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును.

టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి
టపాకాయల దుకాణాలు సంబందిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను.
ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలి.
ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు.
జనావాస ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు.
తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
సంభంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి
దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలి

## ఇసుక లారీల వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని స్థానిక శాసనసభ్యులు.

- వేలాది లారీలు రోడ్డు మీద వెళ్తుంటే సామాన్య ప్రజలకు దారేది
- రావులపల్లి రాంప్రసాద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 12,**భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, వెంకటాపురం, వాజేడు, దుమ్ముగూడెం,మండలాల్లో రోజు వేలాదిగా ఇసుక లారీలు తిరగటం వల్ల అసలు రోడ్లే లేకుండా పోయాయని.. ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే కనీస పట్టించుకునే స్థితిలో లేని ఎమ్మెల్యే మనకు ఉన్నాడని.. తక్షణ ఇసుక లారీలు నిలిపివేసి రోడ్లు బాగు చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టకపోతే ప్రజా పోరాటం తప్పదని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు.. స్థానికంగా ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ ఇసుక లారీల వ్యవహారంపై నోరు మెదపకపోవడం విచిత్రంగా ఉందని. కనీసం గర్భిణీలు బాలింతలు అత్యవసరమైనటువంటి పేషెంట్లు భద్రాచలం ఆస్పత్రికి వద్దామంటే కూడా దారి లేకుండా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని భయంగా ఉన్నారని అన్నారు

## 1228 వ మొక్క నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 12,**
పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వా మిత్ర చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు సాయబానుతో కలిసి 1228వ మొక్కగా తైవాన్ మామిడి మొక్కలు నాటారు విశ్వామిత్ర చౌహాన్ ఇటీవల అతి చిన్న వయసు నుండి ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకోవడం విశేషం ఈ సందర్భంగా సాయిబాను మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యత కొరకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని చిన్నారులకు వారి తల్లిదండ్రులు చిన్నప్పటినుండే మొక్కల పట్ల అవగాహన కలిగించి మొక్కలు నాటే విధంగా వారిని ప్రేరేపించాలని అన్నారు మొక్కలు నాటి స్వచ్ఛమైన ప్రాణవాయువు కొరకు మరియు ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలన్నారు

# రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలి.



- మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్...
- క్రషింగ్ సాధించిన ఆయిల్ ఫెడ్ సిబ్బందికి అభినందనలు తెలిపిన ఏమ్మెల్యే జారే...
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతు ఆత్మీయ సమ్మేళనం...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వారావుపేట ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 12,**దమ్మపేట మండలం అప్పారావుపేట గ్రామ సమీపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సభలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, పామాయిల్ సాగు రైతులకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటగా పామాయిల్ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులు కొత్త పద్ధతులు నేర్చుకుంటే మరింత అధిక దిగుబడులు పొందగలరని సూచించారు. అలాగే, రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలని ఎమ్మెల్యే జారె పిలుపునిచ్చారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటం తో పాటు, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు.మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రషింగ్ సాధించినందుకు ఆయిల్ ఫెడ్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. మంత్రి తుమ్మల పామాయిల్ రైతులతో ముఖాముఖి చర్చించి, వారి అనుభవాలను, ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల సమస్యల ను తెలుసుకున్నారు. తెలంగాణ దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా మారనున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పామాయిల్ సాగులో అధిక దిగుబడుల కోసం రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ మేనేజర్ కళ్యాణ్ ఆలపాటి ప్రసాద్ రైతు తదితరులు పాల్గొన్నారు.




**అక్టోబర్ 12 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
పల్స్ పోలియో చుక్కలు వేసిన 20 నిమిషాలకే ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన ఆదివారం కంగ్టి మండలం భీమ్రాలో చోటుచేసుకుంది. మేరకు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఊర్లో పోలియో చుక్కలు వేసుకుని ఇంటికి వచ్చామని చెప్పింది. అంతలోపే వాంతులు చేసుకోవడం, ఎడతెరిపిగా ఏడ్చాడని తల్లి బాధ తెలిపింది. కళ్ళు తెల్లగా చేయడం, కాళ్లు చేతులు విలవిలా కొట్టుకుని కళ్ళ ముందే చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళముందు కొడుకు చనిపోవడంతో ఏం చేయాలో అర్థం కావట్లేదని అన్నారు. ఈ మేరకు స్థానిక మెడికల్ ఆఫీసర్ నాగమణి మాట్లాడుతూ.. వ్యాక్సిన్ వల్ల ఇలాంటి ప్రమాదాలు ఇదివరకు ఎక్కడ జరగలేదని అన్నారు. పల్స్ పోలియో వ్యాక్సిన్ పై ఎవరు కూడా అసత్య ప్రచారాలు చేయొద్దని పేర్కొన్నారు.

**అక్టోబర్ 12 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
కంగ్టి లో ఉన్న ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాం పున ప్రారంభించాలని ఆదివారం కంగ్టి రైతులు గోదాం ఎదుట ఆందోళన చేశారు. కొనుగోలు కేంద్రం ఉన్నప్పటికీ కూడా ఉపయోగం లేదన్నారు. స్థానికంగా కొనుగోలు కేంద్రం తెరవకపోవడంతో మనూర్ నాగలిగిద్దా వెళ్తున్నాం అని అన్నారు. రాకపోకలకు వాహనం ఖర్చులకె ఎక్కువ డబ్బులు అవుతున్నాయని అన్నారు. అధికారులు



స్పందించి కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు.




**సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మండల పరిధిలోని సీతంపేట గ్రామానికిచెందిన ఆళ్లమురహరి ,సాయమ్మ మనవరాలు పెళ్ళి సందర్భంగావధూవరులకు
పలువురుఆశీర్వాదంఅందజేశారు కార్యక్రమంలో మత్కపల్లి మార్కెట్, చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మాజీ సర్పంచులు ఆళ్లరవీంద్ర ,నారపోగుకొండలరావు ,గ్రామ పెద్దలు సామినేని బాబురావు, ఆళ్ల పానకాలు, కాటమనేని పుల్లయ్య,నన్నక రాము,ఆలస్యంశంకర్ ,నెల్లూరి రమేష్,కొమ్మినేనివెంకటేశ్వరరావు ,శంకర్,ఆళ్లమాధవరావు, నన్నక అప్పారావు, అంబటి శరత్,బయన్నబాబురావు,ఆళ్ల అజయ్ కుమార్, బయన్న నారాయణ, బయనకిషోర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు.




**సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మండల పరిధిలోని సీతంపేట గ్రామానికిచెందిన ఆళ్లమురహరి ,సాయమ్మ మనవరాలు పెళ్ళి సందర్భంగావధూవరులకు
పలువురుఆశీర్వాదంఅందజేశారు కార్యక్రమంలో మత్కపల్లి మార్కెట్, చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మాజీ సర్పంచులు ఆళ్లరవీంద్ర ,నారపోగుకొండలరావు ,గ్రామ పెద్దలు సామినేని బాబురావు, ఆళ్ల పానకాలు, కాటమనేని పుల్లయ్య,నన్నక రాము,ఆలస్యంశంకర్ ,నెల్లూరి రమేష్,కొమ్మినేనివెంకటేశ్వరరావు ,శంకర్,ఆళ్లమాధవరావు, నన్నక అప్పారావు, అంబటి శరత్,బయన్నబాబురావు,ఆళ్ల అజయ్ కుమార్, బయన్న నారాయణ, బయనకిషోర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్



**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు**
**ఎస్ ఐ వీరేందర్ :**
**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను చింతకాని ఎస్ ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లు మరియు ఓనర్ల పైన వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు అప్పజెప్పడం జరుగు తుందని హెచ్చరించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్ ఒకరు మృతి మరి ఒకరికి తీవ్ర గాయాలు

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండల ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు బంధం లక్ష్మీనారాయణ చింతకాని మండలం నాగులవంచ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వివరాల్లోకి వెళ్తే
చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని
ద్విచక్ర వాహనంపై తండ్రి కొరకు ఢీకొనడంతో తండ్రి మృతిచెందగా కుమారునికి గాయాలయ్యాయి.
ఆ సమయంలో అటుగా వెళుతున్న చింతకాని పోలీసులు.. ఏఎస్ఐ లక్ష్మణ్, బ్లూ కోల్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో క్షతగాత్రులను పోలీస్ వాహనంలో హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హాస్పిటల్ లో బైక్ పై ప్రయాణిస్తున్న తండ్రి బంధం లక్ష్మీనారాయణ మృతి



చెందారు.

# సర్పంచుల.పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి.

- బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన.
- పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి.
- లింగరాజుపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు పెల్లి ఉమా కృష్ణ.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ మీడియాతో మాట్లాడుతూ.

మాజీ సర్పంచుల, మాజీ ఎంపీటీసీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్న వయసులో ప్రజాసేవ చేసే అవకాశం వచ్చిందని మురిసిపోయి ఎన్నుకున్న ప్రజల కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సర్పంచులు ఎంపీటీసీలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలు తండాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.

రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం మారిపోవడం పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

బిల్లులు రాక అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అనేక మంది మాజీ సర్పంచ్లు ఎంపీటీసీల వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు అందిస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని మరిచిపోయిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.



ప్రజలపై మాజీ సర్పంచులపై ఎంపీటీసీలపై ఏమాత్రం ప్రేమ ఉన్న ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మీడియాతో మాట్లాడినారు.

# పత్తి పంటకు కనీస మద్దతు ధర రూ.15,000 ప్రకటించాలి

**సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్), అక్టోబర్ 12,** సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, ఈ ఏడాది కఠిన వాతావరణ పరిస్థితులు, పెరిగిన ఎరువుల, పురుగుమందుల, ధరలు రైతులపై తీవ్రమైన భారం మోపాయని అన్నారు.ప్రత్యేకంగా పత్తి పంట సాగు చేస్తున్న చిన్న, మధ్యతరగతి రైతులు ఉత్పత్తి వ్యయాలు అధికంగా ఉండటంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర రైతులకీ సరిపడదని, పత్తి క్వింటాకు రూ.15,000 మద్దతు ధరను కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.రైతుల కష్టాన్ని గుర్తించి, వారి చెమటతో పండించిన పత్తికి న్యాయమైన ధర అందించడం ప్రభుత్వ ధర్మమని అన్నారు. పత్తి రైతులకు కనీస మద్దతు ధర రూ.15,000 లు ప్రకటించకపోతే సేవాలాల్ సేన రైతులతో కలిసి ఉద్యమానికి దిగుతుందని హెచ్చరించారు.పత్తి పంటను గిట్టుబాటు ధర కల్పించడం అంటే రైతును రక్షించడం అవుతుందని గుర్తుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పత్తి పంటకు వెంటనే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు



# "మీ గెలుపు ఓట్ల చోరీ వల్లేనా?"



- దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి
- కాంగ్రెస్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సవాల్

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఐదు నియోజకవర్గాల్లో సాధించిన విజయాలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ విజయాలు ప్రజల తీర్పు వల్ల వచ్చాయా, లేక ఓట్ల చోరీ, ప్రభుత్వ యంత్రాంగ దుర్వినియోగం వల్ల వచ్చాయా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకత్వానికి ఘాటు సవాల్ విసిరారు. "మీకు ధైర్యం, నిజాయితీ ఉంటే, మీరు గెలిచిన స్థానాలకు తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయండి. ప్రజలు నిజంగా మీతో ఉంటే మళ్లీ గెలవండి. అలా చేయకపోతే, మీ గెలుపు చట్టబద్ధం కాదన్నదే ప్రజల అభిప్రాయం అవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి, కేవలం కుటుంబాధిపత్యానికి వేదికగా మారిందని కోటేశ్వరరావు విమర్శించారు. "ఒక కుటుంబం చుట్టూ తిరిగే పార్టీ, ప్రజా విలువల గురించి మాట్లాడటమే ఆశ్చర్యం. నెహ్రూ, పటేల్, అంబేద్కర్ వంటి నాయకుల కలల భారతదేశాన్ని వీరు స్వార్థ రాజకీయాల వేదికగా మార్చేశారు" అని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేస్తోందని, ఎన్నికల్లో బూత్ క్యాప్చింగ్, డబ్బుల పంపిణీ, అధికార దుర్వినియోగం వంటి పద్ధతులతో ప్రజా తీర్పును మోసగించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు.

"ఎన్నికల యంత్రాంగం కళ్ల ముందే ఓట్ల చోరీ జరిగింది. అధికారంలో ఉన్న సిబ్బంది సహకారంతో ఫలితాలను తారుమారు చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం" అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవినీతి, అహంకారం, మోసపు పాలనకు ప్రతీకగా మారిందని కోటేశ్వరరావు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

"ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది బీజేపీ మాత్రమే. మేము ఓటు కోసం కాదు, దేశ గౌరవం కోసం, ప్రజల న్యాయం కోసం పని చేస్తాం. తెలంగాణలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీనే" అని నెల్లూరి కోటేశ్వరరావు తేల్చి చెప్పారు.

ఆయన చివరగా కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి, "మీ గెలుపు మోసపూరితమే. దమ్ముంటే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఎన్నికల్లో నిలబడి గెలిస్తేనే మీరు నిజమైన ప్రజా ప్రతినిధులవుతారు" అని సవాల్‌ను పునరుద్ఘాటించారు.

# అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారిన కోయ గిరిజనులు

- లంబాడీల ఎస్టీ రిజర్వేషన్స్ కాపాడుకోవడానికి ఎందాకైనా వెళ్తాం
- లంబాడి జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం.




**సి కె న్యూస్ ప్రతినిధి:**లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్. జేఏసీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులతో లంబాడీల అస్తిత్వం, ఎస్టి రిజర్వేషన్ అనే అంశంపై సెమినార్ ను ఎల్. జేఏసి సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన హైదరాబాద్, కోటి, బిసిసిఇ కాన్ఫరెన్స్ హాల్ లో ఎల్. జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణలోని కొంతమంది కోయ గుండు తెగకు చెందిన గిరిజన రాజకీయ నాయకులు అగ్రవర్ణ పెట్టుబడిదారుల చేతులు కీలుబొమ్మలుగా మారిపోయి లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయడం అప్రజాస్వామీకం, రాజ్యాంగబద్ధంగా గిరిజన జాబితాలో ఉన్న లంబాడీలను దూషించేవారినీ దేశద్రోహులుగా కేసులు నమోదు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేయనైనది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన భూములను ఆక్రమించుకున్న అగ్రవర్ణాల వారిని వదిలేసి సాటి లంబాడి గిరిజనులపై విషం చిమ్మడం చారిత్రాత్మక తప్పిదమని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలోని ల్యాండ్ మాఫియా సాండ్ మాఫియా కలిసి గిరిజనుల మధ్య చిచ్చు పెట్టారని తద్వారా గిరిజనుల ఐక్యతను దెబ్బతీసి తమ దోపిడీని యదేచ్చక కొనసాగించవచ్చని కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని సమావేశం భావించింది. లంబాడి అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని హక్కులను కాపాడుకోవడానికి వివిధ సంఘాలతో కూడిన లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్. జేఏసి) రాష్ట్రవ్యాప్తంగా మహోత్సవ ఉద్యమాన్ని నిర్మించి ముందుకు వెళ్తామని తీర్మానించనైనది. ఈ సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి, సేవాలాల్ సేన, లంబాడీస్ ఐక్యవేదిక లైవ్, తెలంగాణ గిరిజన సంఘం, భారత్ బంజారా భారత్ బంజారా సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, టీచర్స్, ప్రభుత్వ ఉద్యోగుల గిరిజన సంఘాల ప్రతినిధులు గుల్లేరు జై సింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్, మాజీ మంత్రి ధరావత్ రవీందర్ నాయక్, రాంబాబు నాయక్, డాక్టర్ రాజ్కుమార్ జాదవ్, రాంబాల్ నాయక్, బానోత్ సునీల్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్, కోరిక మోహన్ సింగ్ నాయక్, వెంకట్ బంజారా, నెహ్రూ నాయక్ పాల్గొన్నారు.

బాక్స్

ఎల్ .జే ఏ సి రాష్ట్ర కమిటీ ఎన్నిక.

జై సింగ్ రాథోడ్,( వరంగల్)
జాటోత్ కిషన్ నాయక్, (వరంగల్)
డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్,(హైదరాబాద్)
ఆముగోత్ రాంబాబు నాయక్,
( భద్రాద్రి కొత్తగూడెం)
మూడవత్ ధర్మానాయక్ (హైదరాబాద్)
ధరావత్ ప్రేమ్చంద్ నాయక్, (ఖమ్మం)
ధరావత్ గణేష్ నాయక్, (యాదాద్రి భువనగిరి)
రాంబాల్ నాయక్, ( మహబూబ్నగర్)
శోభన్ నాయక్ ( ఖమ్మం)
రామారావు నాయక్ (ఆదిలాబాద్)
రాందాస్ నాయక్ (ఆదిలాబాద్)
బానోత్ కృష్ణ నాయక్ (నల్లగొండ)
రమేష్ నాయక్ (హైదరాబాద్)
రేఖ్యా నాయక్ (గద్వాల జోగులాంబ)
అజ్మీర ఫుల్ సింగ్ నాయక్ (భూపాలపల్లి జిల్లా)
గుగులోత్ రాజు నాయక్ (కరీంనగర్ జిల్లా)
బానోత్ మహేందర్ నాయక్ (జనగాం జిల్లా)

# మిత్రుని కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం

**సి కే న్యూస్:**గూడూరు మండలం మరిమిట్ట గ్రామంలో దాసరి అజిత్ కుమార్ అనారోగ్యంతో మరణించగా అతని పదవ తరగతి మిత్రుడు కందికట్ల రంజిత్ వారి దశదిన కర్మకు హాజరయ్యి వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారి కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకోవడంలో స్నేహితులు ముందుంటారని నిరూపించారు. గ్రామస్తులు కందికట్ల రంజిత్ అభినందించారు.తోటి కుటుంబ సభ్యులే సహాయం చేయని ఈ రోజులలో ఒక స్నేహితునికి మరో స్నేహితుడు అండగా నిలబడడం ఎంతో గొప్పవిషయం అన్నారు అనంతరం వారి కుటుంబానికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అధైర్య పడద్దని ధైర్యాన్ని



నింపారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి.

లింగరాజుపల్లి మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 12.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ మీడియాతో మాట్లాడుతూ.

మాజీ సర్పంచుల, మాజీ ఎంపీటీసీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్న వయసులో ప్రజాసేవ చేసే అవకాశం వచ్చిందని మురిసిపోయి ఎన్నుకున్న ప్రజల కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సర్పంచులు ఎంపీటీసీలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలు తండాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.

రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం మారిపోవడం పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

బిల్లులు రాక అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అనేక మంది మాజీ సర్పంచ్లు ఎంపీటీసీల వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు అందిస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని మరిచిపోయిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.

ప్రజలపై మాజీ సర్పంచులపై ఎంపీటీసీలపై ఏమాత్రం ప్రేమ ఉన్న ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మీడియాతో మాట్లాడినారు.

# తుంగతుర్తిమాజీ. మంత్రి ఆర్ దామోదర్ రెడ్డి గారి దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తుంగతుర్తి: మాజీ మంత్రి %=%. దామోదర్ రెడ్డి గారి దశ దిన కర్మ లో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు ,, మాజీ ఎమ్మెల్యే లు బూడిద బిక్షమయ్య గౌడ్ గారు,గ్యాదారీ కిషోర్ కుమార్ గారు, బడుగుల లింగం యాదవ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు

# రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి సంస్మరణ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు..



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఎస్ ఆర్ ఎస్పీ స్టేజ్- 2 కు దివంగత నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి పేరును నామకరణం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు పేర్కొన్నారు.

తుంగతుర్తి లో జరిగిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి సంస్మరణ సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు...

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గారు. ఇతర ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు..

## ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం...



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ అక్టోబర్ 12, సి కే న్యూస్:హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా గుడి ప్రాంగణంలో జరుగుతున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ఇట్టి బొడ్రాయి కార్యక్రమం విజయవంతం చేసినందుకు మా యొక్క శుభాశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి, సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మల్లీశ్వరి రెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి, స్కైలాబ్, పారంద రమేష్, సాయిచంటి, బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.....



కుత్బుల్లాపూర్ అక్టోబర్12 సి కే న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి పరిధిలోని వినాయకనగర్ వాసులు మొహమ్మద్ నబి రసూల్ అన్సారీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్ధిక స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 100,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 100000/- ( ఒక లక్షల రూపాయలు ) సి ఎం ఆర్ ఎఫ్ - ఎల్ ఓ సి మంజూరి పత్రాలను ఎండీ నబి రసూల్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ,సిద్దనోల సంజీవ రెడ్డి, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,
దుద్దు రాహుల్,సలీమ్ తదితరులు పాల్గొన్నారు

## రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు..

● కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ సి కే న్యూస్:రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు అని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల, ఎస్ కే డి నగర్ డిపిఎస్ స్కూల్, టీచర్స్ కాలనీ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని, పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక, లేక శ్రీ, అక్సా పాల్ మరియు టీచర్స్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు శివ, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్క చిన్నారులకు పోలియో చుక్కలు...

● జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ సుజాత నాయక్..



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ అక్టోబర్ 12, సి కే న్యూస్:పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హస్తినాపురం డివిజన్ నందనవనం బస్తీ దావఖానలో పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలియో నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మమత, జనార్ధన్, నరసింహ, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా బాగుండాలని మంచి ఆలోచనతో నిర్వహించేదే బొడ్రాయి పండుగ : మధుయాష్కీగౌడ్

● హయత్ నగర్ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు..
● హాజరై పూజలు నిర్వహించిన మధుయాష్కీగౌడ్...



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ అక్టోబర్ 12, సి కే న్యూస్:హయత్ నగర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి గారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన హయత్ నగర్ గ్రామంలో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా కలిసి బొడ్రాయి పండుగ నిర్వహిస్తున్నారన్నారు. తమ ఒక్క కుటుంబమే కాకుండా ఊరంతా బాగుండాలని మంచి ఆలోచనతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామ ఆడబిడ్డలను పిలుచుకొని బొడ్రాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ అభినందించారు. అంతే కాకుండా ఉత్సవాలకు ఆర్థికంగా సహకారం అందించిన అందరినీ అభినందించడంతో పాటు అధిక మొత్తంలో ఆర్థిక సహకారం అందించిన వడ్డేపల్లి శ్రీశైలం నేతను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ ఆహ్వానం మేరకు వారి నివాసంలో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావాత్ గణేష్ నాయక్, దేవాలయ కమిటీల ధర్మకర్తలు కంచర్ల కవిత, నరేష్ గుప్తా, బండిగారి శ్రీనివాస్, తోకటి కిరణ్, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, నాయకులు సామ మహేశ్వర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, గణేష్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, భీమిడి రామకృష్ణారెడ్డి, కారుకొండ శివకుమార్, రమాకాంత్, బొగ్గారాపు వరుణ్, కొల్లూరు శ్రీనాథ్, సాయిదీప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగండ్లలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



వెలిగండ్ల మండలం, సి కే న్యూస్ అక్టోబర్ 12:మండలంలోని వెలిగండ్ల రేషన్ డీలర్ ఆకుల రాజ్‌కుమార్ కార్డు లబ్ధిదారులకు నూతన స్మార్ట్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ కార్డులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. స్మార్ట్ కార్డుల వల్ల రేషన్ సరఫరా మరింత సులభతరం అవుతుందని, లబ్ధిదారులకు వేగవంతంగా సేవలు అందించేందుకు ఉపయోగకరంగా ఉంటుందని రాజ్‌కుమార్ తెలిపారు.

## కొడిదల రాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సి కే న్యూస్:గూడూరు మండల మాజీ జడ్పీటీసీ కోడిదల సంజయ్ కుమార్ తండ్రి కొడిదల రాములు ఇటీవలే మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారికి ప్రగడ సానుభూతి తెలియజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు మాజీ ఉపసర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, మండల నాయకులు బుడిగి సతీష్,ఓర్సు బిక్షపతి గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్,మండల నాయకులు మాదాసు రమేష్,మండల కార్యదర్శి సుర గంగయ్య, మండల నాయకులు లింగాల యాదవ రెడ్డి,సీనియర్ నాయకులు శక్రు నాయక్, వెంకన్న,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

అధ్యక్షులుగా ముయ్యబోయిన వెంకన్న



సి కే న్యూస్:గూడూరు మండలంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించగా నూతన అధ్యక్షులుగా ముయ్యబోయిన వెంకన్న,
ప్రధాన కార్యదర్శిలుగా ముక్తవరం సత్యనారాయణ,కోశాధికారిగా బత్తుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా
మండల వెంకటేశ్వర్లు ఊకె లక్ష్మయ్య,
సహాయ కార్యదర్శిగా నూనావత్ వీరన్న,క్రీడా కార్యదర్శిగా పెనుక ప్రభాకర్,ప్రచార కార్యదర్శిగా వాంకుడోత్ గోపీనాథ్,గౌరవ అధ్యక్షులుగా ఎండి కాసిం,వాంకుడోత్ కొమ్మాలు,గౌరవ సలహాదారులుగా కన్న వెంకటేశ్వర్లు,సంగెపు స్వామి,బీరం వెంకట్ రెడ్డి,అయిలబోయిన వీరయ్య,బుర్రి కొమురయ్య, బట్టు సారయ్య,ముంజాల పూర్ణచందర్, పేరాల రాము,కార్యవర్గ సభ్యులుగా గజ్జి మల్లయ్య,వడ్లూరి రాజలింగాచారి, సయ్యద్ కరీం,సిహెచ్ దేవేంద్రరావు బెజ్జం రమేష్,మడిపెద్ది భాస్కర్ లు నియమితులు కాగా ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని వారు తెలియజేసారు

## విద్యుత్ షాక్ కు గురై మృతిచెందిన బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత....



కుత్బుల్లాపూర్ సి కే న్యూస్:గత రెండు సంవత్సరాల క్రితం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉండే వడ్డే చంద్రశేఖర్ తండ్రి వడ్డే నర్సింహులు... రాజీవ్ గృహకల్పలో కరెంట్ పనిచేస్తుకుంటుండగా ఇనుప నిచ్చెనకు 11 కె.వి లైన్ తగిలి కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన 5.00 లక్షల రూపాయల నష్ట పరిహార చెక్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, నాయకులు వేమా రెడ్డి, ఈ.వెంకటేష్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

# సిఫీ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్.









విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్టాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(సిఎల్ఎస్) కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్ లోని హిల్ నెంబర్ 3 లో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా మధురవాడ లోని ఐటీ పార్క్ కు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు మంగళ వాయిద్యాల మధ్య సంస్థ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు, రుషి కొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపు దిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్, ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టు బడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(సిఎల్ఎస్) సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్ తో పాటు ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ,
మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరీంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య మరో సంచలనం... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై షాకింగ్ రియాక్షన్



హిందూపురం ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలపై ఎప్పుడో కానీ సాధారణంగా మాట్లాడని బాలయ్య ప్రతిపక్షం వైసీపీ టార్గెట్ గా ఆదివారం పలు విమర్శలు గుప్పించారు. ఇటీవల అసెంబ్లీ ఎపిసోడ్ తో బాలయ్య వ్యవహారంపై రాష్ట్రంలో రాజకీయ రచ్చ కొనసాగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొద్దిరోజులుగా సైలెంటు అయిన బాలయ్య సడన్ గా వైసీపీ ఆందోళన చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తనదైన విశ్లేషణ చేశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని హడావుడి చేస్తున్న వైసీపీపై హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఐదేళ్లలో రూ.212 కోట్లు ఖర్చు చేసిన వైసీపీ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ విధానంపై తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కాలేజీలను నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పీపీపీ విధానం ప్రవేశపెట్టడాన్ని సమర్ధించిన బాలయ్య.. ఈ విధానంలో మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే మానిటరింగ్ చేస్తుందని స్పష్టం చేశారు. పీపీపీ అంటే ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రైవేటు యాజమాన్యం కళాశాలలను నిర్వహిస్తుందని బాలయ్య వివరించారు.

పీపీపీ విధానంలో కాలేజీల నిర్వహణను ప్రైవేటుకు అప్పగించినా ప్రభుత్వ నియంత్రణ కొనసాగుతుందని బాలయ్య వ్యాఖ్యానించారు. ప్రైవేటు వారికి ఓ బాధ్యత, భయం ఉంటుందని క్వాలిటీ ఉంటుందని ఆయన వివరించారు. పీపీపీలో ప్రభుత్వ కమిటీ పర్యవేక్షిస్తుందని బాలయ్య తెలిపారు. ప్రైవేటు వారికి ఇచ్చినా ప్రభుత్వ నియంత్రణ ఉంటుందని, అప్పుడు వచ్చిన ఇబ్బందేముందని ఆయన ప్రశ్నించారు.

మళ్లీ అధికారంలోకి రావాలనే ఆరాటంతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బాలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో చేసిందేమీ లేదని, ఇప్పుడు మళ్లీ అధికారంలోకి రావాలనే ఉబలాటంతో వ్యర్థ ప్రసంగాలు చేస్తున్నారని విమర్శించారు బాలయ్య. వైసీపీ నేతల ప్రకటనలు కేవలం రాజకీయమేనని, వారికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. వైసీపీది కేవలం ప్రచార ఆర్భాటంగా తేల్చేసిన బాలయ్య.. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాన్ని గట్టిగా సమర్ధించారు. ఎమ్మెల్యేగానే కాకుండా బసవతారకం ప్రైవేటు ఆస్పత్రి ఛైర్మన్ హోదాలో బాలయ్య వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సాధారణంగా ప్రభుత్వ వ్యవహారాలపై బాలయ్య ఎప్పుడూ ఇలా స్పందించలేదు. కానీ ఇప్పుడు ఆయన ప్రత్యేకంగా మాట్లాడటం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# చలో సింగపూర్.. వచ్చేనెల నుంచి విమాన సర్వీసులు



ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మించడంలో కీలక భాగస్వామిగా ఉన్న సింగపూర్ కు రాష్ట్రం నుంచి నేరుగా విమాన సర్వీసు ప్రారంభం కానుంది. వచ్చేనెల 15న గన్నవరం విమానాశ్రయం నుంచి సింగపూర్ విమాన సర్వీసు ప్రారంభానికి ఇండిగో సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానితోపాటు రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల కోసం సింగపూర్ ప్రభుత్వం రూ.45 వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. అయితే ఏపీ నుంచి సింగపూర్ కు విమాన కనెక్టవిటీ లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విమానయాన శాఖతో సంప్రదించి కొత్త విమాన సర్వీసు ప్రారంభానికి చర్యలు తీసుకున్నట్లు చెబుతున్నారు. నవంబర్ 15 నుంచి గన్నవరం-సింగపూర్ విమాన సర్వీసు అందుబాటులో రానుంది. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమానం నడవనుంది. విజయవాడలోని గన్నవరం విమానాశ్రయం నుంచి సింగపూర్ లోని చాంగీ విమానాశ్రయాల మధ్య ఈ విమాన సర్వీసులు తిరగనున్నాయి. సీఎం చంద్రబాబు జూలై 28న సింగపూర్ లో పర్యటించిన సమయంలోనే ఈ సర్వీసు విషయంపై ప్రస్తావన వచ్చింది. అప్పట్లో ప్రవాసాంధ్రులకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు వంద రోజుల్లోనే విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇక భవిష్యత్తులో విజయవాడ-సింగపూర్ మధ్య కోటి మందికి పైగా ప్రయాణాలు చేసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ విమాన కనెక్టవిటీతో అమరావతికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. విశ్వనగరంగా అమరావతిని తీర్చిదిద్దాలంటే ప్రపంచ దేశాలు అన్నింటితో కనెక్టవిటీ మెరుగుపడాలని ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. ఈ నూతన విమాన సర్వీసు ఏపీని సన్ రైజ్ స్టేటుగా ప్రపంచానికి మరింత చేరువ చేస్తుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.

రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన తయారీలో సింగపూర్ 2014లోనే ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ ప్రభుత్వం, సర్బానా జురాంగ్ వంటి సింగపూర్ అంతర్జాతీయ

పట్టణ ప్రణాళిక సంస్థల సహకారంతో రాజధాని నగరం, సీడ్ డెవలప్‌మెంట్ ఏరియా కోసం మూడు మాస్టర్ ప్లాన్‌లను రూపొందించారు. ఈ మాస్టర్ ప్లాన్లలో ఆధునిక, సుస్థిర పట్టణీకరణ సూత్రాలను పొందుపరిచారు. దీనికి సింగపూర్ విజయవంతమైన పట్టణాభివృద్ధి అనుభవం ఆధారంగా చేసుకున్నారు. అయితే 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత అమరావతి ప్రాజెక్ట్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించారు. సింగపూర్ ప్రభుత్వం అమరావతి అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కొత్త విమాన సర్వీసు ప్రారంభంతో ఈ పనులు మరింత వేగవంతమయ్యే పరిస్థితి ఉందంటున్నారు.

## మళ్లీ ఇండియాపై పడి ఏడుస్తున్న యూనస్

: బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ (ప్రధాన సలహాదారు) మొహమ్మద్ యూనస్ మరోసారి భారత్‌ను లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తిరుగుబాటు ద్వారా అధికారాన్ని కైవసం చేసుకున్నప్పటి నుంచి భారత వ్యతిరేక వైఖరితో వ్యవహరిస్తున్న యూనస్, తాజా ప్రకటనలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నారు. చైనా, పాకిస్తాన్‌లతో స్నేహాన్ని పెంచుకుంటూ, భారత్‌పై ప్రతీకార ధోరణిని ప్రదర్శిస్తున్న యూనస్, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించిన వార్తలను తీవ్రంగా ఖండించారు.

**“హిందువులపై దాడులు భారత్ సృష్టించిన ఫేక్ న్యూసే”**

ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీలపై హింసాత్మక సంఘటనలు జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు, ఫోటోలు వైరల్ అయ్యాయి. అయితే, యూనస్ ఈ వార్తలను పూర్తిగా తోసిపుచ్చారు. “ప్రస్తుతం ఇండియా స్పెషాలిటీల్లో ఫేక్ న్యూస్ ఒకటిగా మారింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల వార్తలన్నీ భారత్ సృష్టించిన ఫేక్ న్యూస్.” అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, సరిహద్దు వివాదాలు లేదా స్థానిక సమస్యలపై ఇరు దేశాల మధ్య అభిప్రాయభేదాలు సాధారణమేనని, వాటికి మతం రంగు పులమకూడదని యూనస్ అన్నారు. తమ ప్రభుత్వం అన్ని మతాల ప్రజల భద్రతకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**అంతర్గత వ్యతిరేకతను మళ్లించే ప్రయత్నమా?**

యూనస్ చేసిన ఈ వ్యాఖ్యలు కేవలం భారత్-బంగ్లాదేశ్ సంబంధాలకే కాకుండా.. బంగ్లాదేశ్ అంతర్గత రాజకీయాలపై కూడా చర్చకు దారితీస్తున్నాయి. పలువురు విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. దేశీయ వ్యతిరేకత దారి మళ్లింపులో వ్యూహం ప్రకారం చేస్త యూనస్ పాలనపై దేశంలో పెరుగుతున్న వ్యతిరేకతను, విమర్శలను దారి మళ్లించేందుకే ఆయన భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. చైనా, పాకిస్తాన్‌లతో యూనస్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలు భారత్‌తో బంగ్లాదేశ్ సంబంధాలను మరింతగా దెబ్బతీస్తున్నాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**మైనారిటీ సంఘాల ఆందోళన**

యూనస్ ప్రకటనలను బంగ్లాదేశ్‌లోని మైనారిటీ సంఘాలు పూర్తిగా ఖండిస్తున్నాయి. దేశంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని, తమ భద్రతపై ఆందోళన ఉందని మైనారిటీ సంఘాలు గట్టిగా చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో యూనస్ వ్యాఖ్యలు వారికి మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

మొత్తంగా యూనస్ భారత్ వ్యతిరేక ధోరణిని కొనసాగిస్తే, అది బంగ్లాదేశ్ అంతర్గత రాజకీయాలతో పాటు దక్షిణాసియా ప్రాంతీయ సంబంధాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని, అంతేకాకుండా ఆయన పాలనకు అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తప్పదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## మారిన అంతర్జాతీయ రాజకీయం.. మోడీకి ట్రంప్ పిలుపు



ఐఅంతర్జాతీయ రాజకీయాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కొనసాగుతున్న గాజా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతో కుదిరిన శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆహ్వానం అందింది. ఈ సమావేశం ఈజిప్ట్ వేదికగా జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**ఆహ్వానం వివరాలు**

ఇజ్రాయెల్, హమాస్‌లు ట్రంప్ ప్రకటించిన గాజా శాంతి ప్రణాళిక మొదటి దశకు అంగీకరించాయి. ఈ ఒప్పందంలో బందీల విడుదల, ఇజ్రాయెల్ సైన్యాల ఉపసంహరణ వంటి కీలక అంశాలు ఉన్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన అధికారిక సంతకాలు.. తదుపరి చర్యల కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రధాని మోదీని ఆహ్వానించారు. అంతేకాకుండా, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్ సిసి కూడా మోదీకి ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది.

గాజా శాంతి ప్రణాళిక విజయంపై ప్రధాని మోదీ ఇప్పటికే ట్రంప్‌కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక ఒప్పందం శాశ్వత శాంతికి తొలి అడుగు అని ఆయన అభివర్ణించారు.

**అంతర్జాతీయంగా భారత్ పాత్ర**

ప్రపంచ శాంతి , స్థిరత్వానికి భారత్ ఎల్లప్పుడూ ఇస్తున్న మద్దతును అమెరికా గుర్తించిన నేపథ్యంలో మోదీకి ఈ ఆహ్వానం అందింది. మధ్యప్రాచ్య సమస్యపై భారత్ తీసుకుంటున్న సమతుల్య వైఖరిని అంతర్జాతీయ సమాజం ప్రశంసిస్తోంది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాల్లో భారత్ భాగస్వామ్యం కావడం, ఈ అంతర్జాతీయ వేదికపై దేశం ప్రాధాన్యతను పెంచుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపు**

ప్రధాని మోదీ ఈ సమావేశానికి హాజరవుతారా లేదా అనే అంశంపై భారత ప్రభుత్వం లేదా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. త్వరలో ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పాప్ సింగర్ తో మాజీ ప్రధాని రాసలీలలు.

ఒకప్పుడు రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత జీవితాన్ని రహస్యంగా ఉంచుకునేవారు. నాలుగు గోడల మధ్య జరిగే విషయాలు ప్రజల ముందుకు రాకుండా చూసుకునేవారు. కానీ ఈరోజు రాజకీయాలు మారిపోయాయి. సోషల్ మీడియా యుగంలో నాయకులు తమ వ్యక్తిగత జీవితం కూడా బహిరంగం చేస్తూ నిరంతరం ప్రజల దృష్టిలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ జాబితాలో కెనడా మాజీ ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో కూడా చేరిపోయాడు. తాజాగా ట్రూడోకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోలలో అతడు ప్రముఖ అమెరికా పాప్ సింగర్ కెటీ ఫెర్రీతో సరస సల్లాపాలలో మునిగి తేలుతున్నట్టు కనిపిస్తోంది. సముద్ర తీరంలో బోటులో విహార యాత్ర చేస్తూ, ఫెర్రీని ముద్దు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రూడో అర్ధనగ్నంగా కళ్ళకు గాగుల్స్ వేసుకుని ఉండగా, కెటీ ఫెర్రీ ఈత దుస్తుల్లో కనిపిస్తోంది. ఇద్దరూ సన్నిహితంగా ఆలింగనం చేసుకున్న ఫోటోలు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. జస్టిన్ ట్రూడో 2023లో తన భార్య సోఫీ గ్రెగోయర్ తో విడిపోయాడు. దాంతో అతడు ప్రస్తుతం ఒంటరిగానే జీవిస్తున్నాడు. అదే సమయంలో కెటీ ఫెర్రీ నటుడు ఓర్లాండో బ్లూమ్తో సుదీర్ఘ ప్రేమలో ఉంది. అయితే ఇటీవల వారి వివాహం వాయిదా పడింది. ఆ తర్వాత ఇద్దరూ వేరువేరుగా వెళ్లిపోయారు. ఈ సమయంలోనే ట్రూడో , ఫెర్రీకి పరిచయం ఏర్పడినట్టు సమాచారం. ఆ పరిచయం క్రమంగా సన్నిహిత సంబంధానికి దారి తీసిందని అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ప్రస్తుతం వారిద్దరూ ఒకరితో ఒకరు డేటింగ్‌లో ఉన్నారని, కలిసి ప్రయాణాలు చేస్తూ కనిపిస్తున్నారని సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ట్రూడో గతంలో భారత్‌పై చేసిన వ్యాఖ్యలతో పెద్ద వివాదం రేపాడు. భారత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ఆయనకు ఆ తర్వాత కెనడాలోనే వ్యతిరేకత పెరిగింది. చివరికి తన ప్రధానమంత్రి పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఆయన వ్యక్తిగత జీవితం మరోసారి వార్తల్లో నిలుస్తోంది. ఈ ఘటనతో సోషల్ మీడియా రెండు వర్గాలుగా విడిపోయింది. కొందరు “ఇది ఆయన వ్యక్తిగత జీవితం” అని అంటుండగా, మరికొందరు “మాజీ ప్రధానమంత్రి స్థాయికి తగని ప్రవర్తన” అంటూ విమర్శిస్తున్నారు. ఏదేమైనా, ట్రూడో%-%ఫెర్రీ జంట ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## వాట్సాప్ ను నెత్తినపెట్టుకున్నాం.. అందుకే ఈ తిప్పలు.. అరట్టై ఉందిగా..

నేటి డిజిటల్ యుగంలో, వాట్సాప్ అనేది కేవలం ఒక మెసేజింగ్ యాప్ కాదు, అది మన రోజువారీ జీవితంలో భాగమైపోయింది. ఫొటోలు, వీడియోలు పంచుకోవాలన్నా, కుటుంబ సభ్యులతో మాట్లాడాలన్నా, గ్రూపుల్లో ముఖ్యమైన చర్చలు చేయాలన్నా, ఆఖరికి ఆఫీస్ మీటింగ్‌లు పెట్టుకోవాలన్నా... అంతా అందులోనే. ఇది మన కమ్యూనికేషన్‌ను సులభతరం చేసిందనడంలో సందేహం లేదు. కానీ ఒక విదేశీ ప్లాట్‌ఫారమ్‌పై మనం ఎంతగా ఆధారపడ్డామంటే, అది ఒక్కసారిగా ఆగిపోతే లేదా మన ఖాతా బ్లాక్ అయితే ప్రాణం పోయినంత పనవుతోంది. ఈ అంశమే తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. వాట్సాప్ ఖాతా పునరుద్ధరణ కోసం దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఈ రోజుల్లో మనం టెక్నాలజీపై ఎంతగా ఆధారపడుతున్నామో స్పష్టం చేస్తున్నాయి. "అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అరట్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా!" అని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఈ వ్యాఖ్యలు ఒక బలమైన విషయాన్ని గుర్తు చేస్తున్నాయి: మనం ఒకే ప్లాట్‌ఫారమ్‌కు బానిసలం కాకుండా, దేశీయ ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించుకోవాలి. ఈ నేపథ్యంలో 'అరట్టై' యాప్ గురించి తెలుసుకోవడం అత్యవసరం.

### అరట్టై: స్వదేశీ చాట్ యాప్ ప్రత్యేకతలు

అరట్టై అనేది చెన్నైకి చెందిన ప్రముఖ సంస్థ జోహో కార్పొరేషన్ రూపొందించిన స్వదేశీ మెసేజింగ్ యాప్. 'అరట్టై' అంటే తమిళంలో 'పిచ్చాపాటీ సంభాషణ' లేదా 'సాధారణ చాట్' అని అర్థం. వాట్సాప్‌కు గట్టి పోటీగా నిలుస్తున్న ఈ యాప్ కొన్ని ప్రత్యేకమైన ఫీచర్లతో దూసుకుపోతోంది.

### అరట్టై ముఖ్య లక్షణాలు

టెక్స్ట్, వాయిస్ మెసేజ్‌లు, ఆడియో-వీడియో కాల్స్, ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్ల షేరింగ్, స్టోరీస్, గ్రూపులు.. ఛానెల్స్ వంటి అన్ని ఆధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

పాకెట్స్.. ఇది అరట్టై యొక్క ప్రత్యేకత. మనకు కావాల్సిన ముఖ్యమైన నోట్స్, ఇమేజ్‌లు లేదా సమాచారాన్ని చాట్‌లకు భిన్నంగా, ప్రైవేట్ స్పేస్‌లో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో సేవ్ చేసుకోవచ్చు. ఇది వాట్సాప్‌లో 'చాట్ విత్ యువర్ సెల్ఫ్' ఫీచర్ కంటే మెరుగ్గా ఉంటుంది.

మీటింగ్‌లు.. జూమ్ లేదా గూగుల్ మీట్‌తో పోల్చదగిన నాణ్యమైన వీడియో కాల్స్ .. మీటింగ్‌లను తక్షణమే ప్రారంభించే లేదా షెడ్యూల్ చేసే సదుపాయం ఇందులో ఉంది.

తక్కువ బ్యాండ్‌విడ్త్ ఆప్టిమైజేషన్ ఇందులో ఉంది. తక్కువ ఇంటర్నెట్ వేగం ఉన్న ప్రాంతాల్లో.. పాత తరం స్మార్ట్‌ఫోన్లలో కూడా వేగంగా.. నమ్మకమైన కనెక్టివిటీతో పనిచేయడానికి ఈ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించారు.

వినియోగదారుల డేటా భారతదేశంలోని డేటా సెంటర్లలోనే నిల్వ చేయబడుతుంది. వినియోగదారుల గోప్యతకు జోహో అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది.

ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉంది. ఆడియో , వీడియో కాల్స్‌కు ఇప్పటికే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ భద్రత ఉంది. త్వరలో టెక్స్ట్ మెసేజ్‌లకు కూడా ఈ ఎన్‌క్రిప్షన్ తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. అరట్టైలో ప్రకటనలు యడ్స్ ఉండవు.

### మనం మారాల్సిన సమయం ఆసన్నమైంది!

ఒకే ప్లాట్‌ఫారమ్‌పై అతిగా ఆధారపడటం వల్ల అది సేవలు ఆపేసినా లేదా మన వ్యక్తిగత ఖాతాను బ్లాక్ చేసినా మనం నిస్సహాయులుగా మారుతున్నాం. విదేశీ యాప్‌లు మన డేటాను ఏ విధంగా ఉపయోగిస్తాయోననే గోప్యతా ఆందోళనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. సుప్రీంకోర్టు సూచించినట్లుగా 'అరట్టై' వంటి స్వదేశీ యాప్‌లను ఉపయోగించడం అనేది కేవలం ఒక ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవడమే కాదు, అది డిజిటల్ స్వావలంబన వైపు వేసే బలమైన అడుగు. దేశీయ సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా మన డేటా భద్రత మన దేశ పరిధిలోనే ఉండేలా చూసుకోవచ్చు. వాట్సాప్‌కు బానిస కాకుండా, కమ్యూనికేషన్ కోసం బహుళ వేదికలను ఉపయోగించడం, ముఖ్యంగా మన దేశంలో రూపొందించబడిన యాప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా, భవిష్యత్తులో వచ్చే సాంకేతిక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవచ్చు.

వాట్సాప్ లేకపోతే ప్రపంచం ఆగిపోదు, దానికి బదులు 'అరట్టై' వంటి అద్భుతమైన స్వదేశీ ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. మనం వాటిని వినియోగించుకోవడమే తరువాయి.

# వైకల్యం 'ఆట'కట్టు

పిల్లలు ఎదగటం, నేర్చుకోవటంలో ఆటలు కీలక పాత్ర పోషిస్తాయి. దివ్యాంగ పిల్లలకైతే మరింత మేలు చేస్తాయి. నైపుణ్యాలు అబ్బటానికి, సామర్థ్యాలు పెంపొందటానికి స్నేహం, క్రీడలు తోడ్పడతాయి. శారీరకంగా బలంగా ఉండటానికే కాకుండా నలుగురితో కలివిడిగా ఉండటం, అభిప్రాయాలను పంచుకోవటం, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం వంటి సామాజిక, మానసిక ప్రయోజనాలూ చేకూరుతాయి.



### సామాజిక-భావోద్వేగ నైపుణ్యాలు

ఇతర పిల్లలతో ఆడుకుంటున్నప్పుడు స్నేహ సంబంధాలు ఏర్పడతాయి. ఇచ్చి పుచ్చుకోవటం అలవడుతుంది. సహనం, సమస్యలను పరిష్కరించటం వంటివీ అబ్బుతాయి. ఒకవేళ పిల్లలు భావోద్వేగాలను అర్థం చేసుకోవటం, అదుపులో పెట్టుకోవటంలో ఇబ్బంది పడుతుంటే మానసిక నిపుణులను సంప్రదించి, సలహా తీసుకోవటం మంచిది.

### భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు

నలుగురితో కలిసి ఆడుకుంటున్నప్పుడు మాట్లాడటం, వినటం, భావాలను వ్యక్తీకరించటంలో కొత్త తీరులను నేర్చుకుంటారు. ఉదాహరణకు- ఇతర పిల్లలు ఎలాంటి పదాలను వాడుతున్నారు? తాము చెప్పాలనుకునే విషయాన్ని సైగలతో ఎలా సూచిస్తున్నారు? అనేవి గ్రహిస్తారు. వీటిని ఉపయోగించటానికీ ప్రయత్నిస్తారు. దివ్యాంగ పిల్లలు ఎలా అభిప్రాయాలను వెల్లడిస్తున్నారో ఇతర పిల్లలూ తెలుసుకుంటారు. దీంతో పరస్పర భావ వ్యక్తీకరణ మెరుగవుతుంది. భావోద్వేగాల మీద పట్టు, ప్రవర్తన మార్చుకోవటం వంటి లాభాలూ చేకూరుతాయి.

దివ్యాంగ పిల్లలు తమ భావాలను మాటలతో చెప్పటానికి ఇబ్బంది పడుతుంటే స్పీచ్ థెరపిస్టు సాయం తీసుకోవచ్చు.

### శారీరక నైపుణ్యాలు

పరుగెత్తటం, గెంతటం, బంతి విసరటం, నృత్యం చేయటం, మెట్లు ఎక్కటం వంటివి వినోదాన్ని కలిగించటమే కాదు.. ఇతరులతో స్నేహం, అనుబంధాలకూ బీజం వేస్తాయి. ఇలాంటి శ్రమతో కూడిన ఆటలతో శారీరక సామర్థ్యం, కదలికలూ మెరుగవుతాయి. ఆత్మ విశ్వాసం ఇనుమడిస్తుంది. తనకు నలుగురు దన్నుగా ఉన్నారని, తనకు విలువ ఇస్తున్నారనే భావన కలుగుతుంది.

శారీరక వైకల్యంతో ఆటల్లో చురుకుగా పాల్గొనలేకపోతున్నట్టయితే ఫిజియో థెరపిస్ట్ లేదా ఆక్యుపేషనల్ థెరపిస్టును సంప్రదించాలి. ఎలా కదలాలో, నలుగురితో కలిసి ఎలా ఆడాలో నేర్పిస్తారు.

### ప్రోత్సాహం అవసరం

ఆటలాడే విధానం, ఇతరులతో కలిసి సాగటం పిల్లలంతా నేర్చుకోవాల్సిందే. దివ్యాంగ పిల్లలకు ఇది కాస్త కష్టంగా ఉండొచ్చు. అలాగని అశ్రద్ధ చేయొద్దు. వారికి కొంత దన్నుగా నిలిస్తే త్వరగానే నేర్చుకుంటారు.

### ఆటబొమ్మలు, ఆటల ఎంపిక

దివ్యాంగ పిల్లల సామర్థ్యాలు మిగతా వారి కన్నా భిన్నంగా ఉండొచ్చు. అందువల్ల వారికి ఇష్టమైన, అనుగుణమైన ఆటబొమ్మలు కొనివ్వటం, ఆటలను ఎంపిక చేయటం మంచిది. దీంతో వారికి ఆత్మ విశ్వాసం కలుగుతుంది. అప్పుడు ఇతరులతో ధైర్యంగా ఆడటానికి వీలవుతుంది.

### ప్రత్యేక చోటు

ఆడుకోవటానికి ఇతర పిల్లలను ఇంటికి ఆహ్వానిస్తుంటే ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి. ఫర్నిచర్ ఎక్కువగా లేని, విశాలమైన చోటైతే ఇంకా మంచిది. ఎక్కువ మంది, వివిధ రకాల ఆటలాడుకోవటానికి వీలుంటుంది.

### అవసరమైనప్పుడు సాయం

కొన్ని విపత్కర సమయాల్లో దివ్యాంగ పిల్లలకు సాయం చేయాల్సిన పరిస్థితి తలెత్తొచ్చు. ఉదాహరణకు ఏదైనా మాట తట్టనప్పుడు పక్క నుంచి ఊతమివ్వచ్చు. ఇది భావోద్వేగాలను అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. ఆటలాడేటప్పుడు సాయపడటానికి కొన్ని ప్రశ్నలు, వాక్యాలనూ పిల్లలకు నేర్పించొచ్చు. 'నేనూ ఆ బొమ్మతో ఆడాలని అనుకుంటున్నాను.. ఇద్దరమూ కలిసి ప్రయత్నిద్దామా? లేదా నువ్వు అలా చేయటం నాకు నచ్చటం లేదు'.. ఇలాంటి మాటలను నేర్పిస్తే తమ అవసరాలను తోటి పిల్లలకు తేలికగా తెలియజేయటానికి వీలవుతుంది.

### పెద్ద, చిన్న పిల్లలతో కలిపి

తమ కన్నా పెద్ద, చిన్న పిల్లలతో కలిసి ఆడుకోవటం బాలలకు చాలా సరదాగా ఉంటుంది. ఇది దివ్యాంగ పిల్లలకు మరింత ఎక్కువగా మేలు చేస్తుంది. వేర్వేరు రకాల ఆటలను ఆస్వాదిస్తూ ఆడతారు. సహనం, ఓపిక అలవరచుకుంటారు. వైవిధ్యాన్ని అర్థం చేసుకోవటం, అంగీకరించటం అబ్బుతుంది.

# మీ ఆహారంలో 'మెగ్నీషియం' ఉందా..?

## మెగ్నీషియంతో నియంత్రణలో రక్తపోటు, మధుమేహం

## అలసిపోయిన వారికి దీనితో శక్తి

## మంచి నిద్రకు, ఒత్తిడి నుంచి ఉపశమనం

మెగ్నీషియం అనేది ఎంతో ముఖ్యమైన ఖనిజం. మన శరీరంలోని ఎన్నో జీవక్రియలకు ఇది అవసరం. దీన్ని తగినంత తీసుకోవడం వల్ల ఎన్నో రకాల అనారోగ్యాలకు దూరంగా ఉండొచ్చు. కనుక తీసుకునే ఆహారంలో తగినంత మెగ్నీషియం ఉండేలా జాగ్రత్త పడాలి.

### ప్రయోజనాలు

రక్తనాళాలను వ్యాకోచించేలా మెగ్నీషియం చేస్తుంది. దీనివల్ల రక్తపోటు నియంత్రణలోకి వస్తుంది. హైపర్ టెన్షన్ రిస్క్ తగ్గుతుంది. గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది.

ఎముకల సాంద్రతకు మెగ్నీషియం కావాలి. ఎముకలు బలంగా ఉండేందుకు, ఆస్టియో పోరోసిస్ బారిన పడకుండా మెగ్నీషియం రక్షణనిస్తుంది.

మెగ్నీషియంలో ఉన్న ప్రయోజనాల్లో ముఖ్యమైనది శక్తిని ఉత్పత్తి చేయడం. అలసిపోయినట్టుగా అనిపించే వారికి, తమ పనులు చేయడానికి శక్తి చాలడం లేదన్న భావనతో ఉండే వారికి మెగ్నీషియం అవసరం ఇంకా ఎక్కువ ఉందని అర్థం చేసుకోవచ్చు.




ఒత్తిడి హార్మోన్లను నియంత్రించడానికి మెగ్నీషియం కావాలి. మెదడుకు విశ్రాంతిని కూడా ఇస్తుంది. స్ట్రెస్ ను నియంత్రించి, మంచి నిద్రకు సాయపడుతుంది.

మహిళల్లో నెలసరి సమయంలో వచ్చే నొప్పి సమస్యకు మెగ్నీషియం ఔషధంగా పనిచేస్తుంది. రోజువారీ మెగ్నీషియం తీసుకోవడం వల్ల గర్భాశయ కండరాలకు విశ్రాంతి లభిస్తుంది. దీంతో నొప్పులు, తిమ్మిర్లు రాకుండా చూస్తుంది.

మైగ్రేయిన్ తలనొప్పితో బాధపడే వారు రోజువారీ 400-500 మిల్లీ గ్రాముల మెగ్నీషియం తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. మధుమేహం నియంత్రణకు కూడా మెగ్నీషియం సాయపడుతుంది. మధుమేహం ఉన్న వారిలో సాధారణంగా మెగ్నీషియం లోపం కనిపిస్తుంటుంది. కనుక రోజువారీ ఆహారంలో మెగ్నీషియం లభించేలా చేసుకోవాలి.



# సమ్మర్ లో పవన్, చరణ్, చిరు.. 1000 కోట్లు?



టాలీవుడ్ మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలంతా ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వారిలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రీసెంట్ గా ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మిగతా ఆడియన్స్ కు కంప్లీట్ గా సాటిస్పై చేయలేకపోయినా.. ఫ్యాన్స్ కు మాత్రం సినిమా ఓ రేంజ్ లో నచ్చేసింది .సింపుల్ గా చెప్పాలంటే పండుగ చేసుకు న్నారు. అయితే పవన్ చేతిలో ఉన్న మరో సినిమా ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. పవన్ చిత్రీకరణ పార్ట్ కంప్లీట్ అవ్వగా.. 2026 సమ్మర్ లో రిలీజ్ కానుంది.అయితే పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ తో రానుండగా.. మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. విశ్వంభర, పెద్ది సినిమాలతో సందడి చేయనున్నారు విశ్వంభర మూవీ సమ్మర్ లో రిలీజ్ అవ్వనుందని ఇటీవల చిరు ప్రకటించగా.. చరణ్ పెద్ది సినిమా మార్చి 27వ తేదీన గ్రాండ్ గా విడుదల కానున్నట్లు ఆ మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు.అలా పవన్, చిరు, చరణ్.. ముగ్గురూ కూడా సమ్మర్ లో సందడి చేయనున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీకి రూ.150 కోట్ల బిజినెస్ జరిగే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. సినిమా టాక్ బాగుంటే ఇంకా హైప్ క్రియేట్ అయితే కలెక్షన్స్ లెక్క రూ.200 కోట్లకు చేరవచ్చని అంటున్నారు. విశ్వంభర కూడా అదే రేంజ్ టార్గెట్ తో ఉందని తెలుస్తోంది.అదే సమయంలో పెద్ది మూవీకి రూ.350 కోట్లకు పైగా బిజినెస్ జరగనున్నట్లు సమాచారం. కానీ ఆ మూవీ మేకర్స్ మాత్రం బాక్సాఫీస్ వద్ద టార్గెట్ ను 600 కోట్లకు పైనే పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది. ఏదేమైనా మూడు సినిమాలు కలిపి భారీగా బిజినెస్ చేయనున్నాయి.. ముగ్గురు మెగా హీరోలు కలిసి సమ్మర్ లో రూ.1000 కోట్ల బిజినెస్ చేయనున్నారన్నమాట. ఇప్పటికే మూడు చిత్రాలపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. పవన్, చిరు, చరణ్ భారీ హిట్స్ అందుకుంటారని ఆశిస్తున్నారు. కాబట్టి మౌత్ టాక్ పాజిటివ్ గా ఉంటే తిరుగులేదు. బిజినెస్ కు మించిన వసూళ్లను కలెక్ట్ చేయడం మాత్రం పక్కా.



# స్టైలిష్ అవుట్ ఫిట్ లో హుందాగా కనిపిస్తున్న సోనమ్ కపూర్!



బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ తన స్టైలిష్ లుక్ తో మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా నిలిచింది. తరచూ అందరిలో స్పెషల్ గా ఉండాలి అనుకునే సోనమ్ కపూర్ మరొక్కసారి తన స్టైల్ ఐకానిక్ ఎలాంటిదో కర్వాచౌత్ రోజు నిరూపించుకుంది.. బాలీవుడ్ లో ఫ్యాషన్ ని ఎప్పటికప్పుడు ఫాలో అయ్యే నటిగా ఇండస్ట్రీలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా కర్వాచౌత్ రోజు ఒక స్టైలిష్ బనారసీ శారీలో మెరిసింది.. రెడ్ కలర్ బనారసీ శారీలో ఉన్న సోనమ్ కపూర్ అందాలు ఎంతోమందిని ఆశ్చర్యపరుస్తున్నాయి.. కర్వాచౌత్ రోజు క్లాసిక్, మోడ్రన్ రెండు కలగలిపి ఉన్న శారీని సోనమ్ కపూర్ ధరించింది..కర్వాచౌత్ రోజు సోనమ్ కపూర్ బనారసీ చీరను ఎంచుకోవడంతో చాలామంది ఆమెకి సంస్కృతి సాంప్రదాయాలపై, ఇండియన్ వస్త్రాలపై ఎలాంటి గౌరవం ఉందో తెలుసుకోవచ్చు అంటూ మాట్లాడుకుంటున్నారు.. సోనమ్ కపూర్ కట్టుకున్న ఈ బనారసీ శారీలో జరీవర్క్ తో పాటు అనేక రంగులు కలగలిపి ఉండడంతో ఈ చీర అద్భుతంగా కనిపిస్తోంది. అలాగే కర్వాచౌత్ కి ఈ చీర మరింత ఆకర్షణీయంగా మారింది. అయితే సోనమ్ కపూర్ సాంప్రదాయమైనటువంటి బనారసీ శారీని ఎంచుకున్నప్పటికీ ఈ చీరను ఎప్పటిలాగా కామన్ గా కట్టుకోకుండా కాస్త డిఫరెంట్ స్టైల్లో మోడరన్ స్టైల్ లో కట్టుకోవడంతో మరింత అందంగా కనిపిస్తోంది.సేమ్ ఒక యువరాణి మాదిరిగా సోనమ్ కపూర్ చాలా హుందాగా కనిపిస్తోందని ఈ ఫోటోలు చూసిన చాలామంది ఆమె అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.అయితే సోనమ్ కపూర్ ధరించిన ఈ మోడ్రన్ బెనారసీ డ్రెస్ ను రియా కపూర్ తన దుస్తుల బ్రాండ్ నుంచి ప్రత్యేకంగా పంపించినట్లు సోనం కపూర్ వెల్లడించింది. ముఖ్యంగా ఫెస్టివల్ లో భాగంగా లాంచ్ చేసిన కొత్త డిజైనర్ దుస్తులను సోనమ్ కపూర్ కోసం రియా కపూర్ పంపించడంతో ఆ దుస్తులను ఈమె ధరించి.. ఆ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పంచుకుంటూ రియా కపూర్ కి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ స్టైలిష్ చీర మరింత ఆకర్షణీయంగా కనిపించడం కోసంతన చెవులకు చెవు పోగులు, చేతులకు చమ్కీ బ్యాంగిల్స్ తో స్టైల్ చేయడంతో ఇవి చీరకి మరింత అందాన్ని జత చేశాయి. స్టైలిష్ మేకప్ తో నేచురల్ గా కనిపించడంతో పాటు శారీ కి సెట్ అయ్యేలా హెయిర్ ను స్టైల్ కూడా చేసుకుంది.. అలా మొత్తంగా పండగ లుక్ ని ఫుల్ ఫిల్ చేసేసింది సోనమ్ కపూర్. ఆమె నిర్భయమైన ఫ్యాషన్ ఎంపికలు ఆమె ఆత్మ విశ్వాసాన్ని నిరూపిస్తాయి.సోనమ్ కపూర్ సహజమైన గ్లామర్ కి ఇలాంటి మోడ్రన్ ఫ్యాషన్ ఎంపికలు ఆమెని ఇండస్ట్రీలో మరింత గొప్పగా నిలబెడతాయని,సాంప్రదాయ భారతీయ దుస్తులను మోడ్రన్ గా ఎలా ధరించవచ్చో సోనమ్ కపూర్ ఎప్పటికప్పుడు నిరూపిస్తుంది అంటూ చాలామంది నెటిజన్స్ సోనమ్ కపూర్ ని మెచ్చుకుంటున్నారు. అంతేకాదు సోనమ్ కపూర్ ఈ ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయడంతో చాలామంది ఆమె లుక్ కి ఫిదా అయిపోయామని,అందర్నీ మత్తులో ముంచేశారు అంటూ కామెంట్లు పెడుతున్నారు.